క్లుప్తంగా

నేడు మంటూరు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో గడప గడపకు ..

దేవీపట్నం: మండలంలోని మంటూరు ఆర్ అండ్‌ఆర్ కాలనీలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని కోరారు.

ఘనంగా సత్యసాయి అవతార ప్రకటన దినోత్సవం


హుకుంపేటలలో ఊరేగింపు నిర్వహిస్తున్న సత్యసాయి భక్తులు

హుకుంపేట: మండలంలోని సత్యసాయి అవతార ప్రకటన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్యసాయి గిరిజన సేవ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సత్యసాయి చిత్రపటంతో మండల కేంద్రం నుంచి గడుగుపల్లి సత్యసాయి సేవ కేంద్రం వరకు భక్తిగీతాలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాకేంద్రం జిల్లా అధ్యక్షుడు గణేష్ పాల్గొన్నారు.

గాయపడిన బాలుడికి ఆర్థిక సాయం


రిషివర్ధన్‌కు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

రాజవొమ్మంగి: మండలంలో చికిలింత గ్రామంలో ఇటీవల టపాసు పేలి తీవ్ర గాయాలపాలైన గిరిజన విద్యార్థి జుర్రా రిషివర్ధన్‌కు స్థానిక నాయకులు శుక్రవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కళ్లు, ముఖానికి గాయాలైన రుషివర్ధన్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. నిరుపేద బాధిత కుటుంబానికి సహాయం అందజేసిన వారిలో బొదిరెడ్డి త్రిమూర్తులు, రాజశేఖరరెడ్డి, శ్రీనివాస్, లోకేష్, మల్లికార్జునలు, శివ, దుర్గప్రసాద్ తదితరులు ఉన్నారు.

రామాలయం నిర్మాణ పనులు ప్రారంభం


రామాలయం పనులను ప్రారంభిస్తున్న ధర్మప్రచార జిల్లా ప్రముఖ్ అప్పలరాజు

జి.మాడుగుల: మండలంలోని వంజరి పంచాయతీ వేర్లమామిడి గ్రామంలో శుక్రవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామాలయం నిర్మాణ పనులు గ్రామస్తులు ప్రారంభించారు. దేవదాయ ధర్మాదాయశాఖ, తిరుమల తిరుపతి దేవాలయం, శ్రీవారి ట్రస్టుల రూ.10 లక్షల ఆర్థిక సాయంతో ఆలయం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచార జిల్లా ప్రముఖ్ రీమెలి అప్పలరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ వంజరి సన్యాసినాయుడు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు కె.గణపతి తదితరలు పాల్గొన్నారు.

బదిలీ అయిన కార్యదర్శికి సన్మానం


కార్యదర్శి పరశురామ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ సత్యవతి

హుకుంపేట: పాడేరు మండలం గుత్తులపుట్టుకు బదిలీ అయిన సూకురు సచివాలయం పంచాయతీ కార్యదర్శి వంతాల పరశురామ్‌ను సర్పంచ్ దనసాని సత్యవతి ఆధ్వర్యంలో సిబ్బంది, గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కిలగడ సింహాచలం, వీఆర్‌వో రాజేశ్వరి, నాయకులు దనసాని సత్యవతి, పోతురాజు, చిన్నేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ఎంపీపీ ఉషారాణి, వైస్ ఎంపీపీ రామన్న


సొవ్వలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ


గుమ్మలోని జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ రాములమ్మ

అరకులోయ రూరల్: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ రంజపల్లి ఉషారాణి తెలిపారు. మండలంలో మాడగడ పంచాయతీ సచివాలయం-2 పరిధిలో గల మంజగుడలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని వారు సందర్శించి, జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. డాక్టర్ బి.కె. నాయక్, మానస, ఉదయ్ ప్రశాంత్, ఉపేంద్ర, సందీప్‌లు 273 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, సర్పంచ్ జ్యోతి, వైస్ ఎంపీపీ రామన్న, వైస్ సర్పంచ్ గాసి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్, (శ్రీను), నాయకులు బాలరాజు, రంజిత్‌కుమార్, గురు, నర్సింగ్, గన్నెల మాడగ పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో ప్రజలందరికీ ఆరోగ్య రక్షణ ఉంటుందని, అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ అన్నారు. సొవ్వ పంచాయతీ దేముడువలస గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా మాట్లాడారు. అనంతరం పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నాయకులు బాక సింహాచలం, గణపతి, నరసింహరావు, అశోక్‌కుమార్, రాంప్రసాద్, గురునాయుడు, వైద్యులు రాంబాబు, విజయ్, సిబ్బంది జానకమ్మ, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని గుమ్మ పంచాయతీ కేంద్రంలోని శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ శెట్టి నీలవేణి ప్రారంభించారు. లంగుపర్తి వైద్య సిబ్బంది గిరిజనులకు వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నారని చెప్పారు. సర్పంచ్ రాములమ్మ, నాయకులు శ్రీను, కృష్ణమూర్తి, గంగులు, లక్ష్మణ్‌రావు, గంగరాజు, నారాయణ, డానియేలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దేగల యిన స్వామి శిబిరాన్ని సందర్శించారు.

అడ్డతీగల: మండలంలోని వేటమామిడిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 396 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీపీ బొడ్డపాటి రాఘవ మాట్లాడుతూ శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంపీడీవో రంగారావు, వైద్యులు కె.భాస్కర్, షామా వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించి, అవగాహన కల్పించారు.

రంపచోడవరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరంలాంటిందని రంపచోడవరం సర్పంచ్ మంగా బొజ్జయ్య అన్నారు. స్థానిక ఎంపీపీ పాఠశాల ఆవరణలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సుమారు 400 మంది హాజరై వైద్యసేవలు పొందారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, సహాయకులకు సర్పంచ్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ఎస్.జాన్ మిల్టన్, కో–ఆప్షన్ మెంబరు వలి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.


జామిగుడలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ వరహాలమ్మ

ముంచంగిపుట్టు: మండలంలోని కర్రిముఖిపుట్టులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 600 మంది రోగులకు పరీక్షలు చేసి, మందులు అందజేశారు. శిబిరాన్ని సందర్శించిన ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ చిన్నపాటి అనారోగ్యం కలిగినా వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పూల్‌మతి, భాగ్యవతి, ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ నేతలు అర్జున్, సుందరరావు, సురేష్, రాంప్రసాద్ తదితరలు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని రూడకోట పీహెచ్‌సీ పరిధి జామిగుడ పంచాయతీ కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ బొండా వరహాలమ్మ, స్థానిక సర్పంచ్ తెరవాడ కన్నమ్మ, ఎంపీటీసీ సభ్యులు నిర్మల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ఈ శిబిరాల్లో కార్పొరేట్‌స్థాయి వైద్యం అందిస్తున్నారని చెప్పారు. శిబిరంలో 552 మంది వైద్య సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు డాక్టర్ సర్వేశ్వరరావు, పూర్ణయ్య, ఈవోఆర్‌డీ నరసింగరావు, ఆర్ఐ సింహాచలం, సీడీపీవో రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు తెరవాడ వెంకటరావు, కార్యదర్శి రమ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని పెదలువ్వాసింగి సచివాలయంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్ కొండపల్లి సుబ్బలక్ష్మి ప్రారంభించారు. ఏపీ మెడికల్ జనరల్ సెక్రటరీ డాక్టర్ అచ్యుతరావు పరిశీలించారు. వైద్యులు రవిచంద్రశేఖర్ తదితరులు రోగులకు వైద్య పరీక్షలు జరిపారు. ఐసీడీఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సొలభం ఎంపీటీసీ కూడా చిన్నారావు, సచివాలయ కన్వీనర్లు గబ్బాడి పండుదొర, వండలం రమణబాబు, ఉప సర్పంచ్ గబ్బాడి గణపతి, వార్డు సభ్యులు జర్త చంద్రకళ, సింగర్బ సచివాయలం కన్వీనర్ వి.సూర్యప్రకాష్‌నాయుడు పాల్గొన్నారు.


పెదలువ్వాసింగిలో పోషకాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న డాక్టర్ అచ్యుతరావు, ఎంపీటీసీ సన్యాసిదొర


రంపచోడవరంలో రోగులతో మాట్లాడుతున్న సర్పంచ్ మంగా బొజ్జయ్య


జగనన్న ఆరోగ్య సురక్ష బ్రోచర్‌ను ప్రదర్శిస్తున్న ఎంపీపీ సీతమ్మ,సర్పంచ్‌లు

ఆదివాసీలు చైతన్యవంతులు కావాలి

వై.రామవరం: ఆదివాసీలు మరింతగా చైతన్యవంతులు కావలసిన అవసరం ఉందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కాకి మధు అన్నారు. మండలంలోని చవిటిదిబ్బలు సచివాలయం పరిధిలోని తోట కూరపాలెంలో శుక్రవారం సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు అధ్యక్షతన నిర్వహించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశంలో మధు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పలువురు మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలను కలిసికట్టుగా పరిష్కరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆ సంఘ జిల్లా నేతలు మురళీమనోహర్, తీగల బాడూరావు, కారు ఆరుణకుమారి, ఏలూరు జిల్లా నాయకులు బసవరాజు, సూరిబాబు, రమేష్, నూకరాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.


ఆదివాసీ సంక్షేమపరిషత్ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

చింతూరు/ అరకులోయటౌన్: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం చింతూరులో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. డివిజన్ కన్వీనర్ వెంకటనారాయణ, కవిత, లక్ష్మణ్, నందిని, సత్యవతి, శాంతమ్మ, జయలక్ష్మి, రాజయ్య, సుబ్బారావు పాల్గొన్నారు. అరకులోయలో స్థానిక ఉపాధ్యాయులు దీక్షలు చేపట్టారు. వీరికి సీపీఎం సంఘీభావం తెలిపింది.

వాలీబాల్ టోర్నీ ప్రారంభం


వాలీబాల్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎస్‌ఐ పార్థసారథి

ఎటపాక: బీజేపీ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు మూడె సతీష్‌కుమార్, కల్లూరి కృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని బొజ్జిగుప్ప గ్రామంలో శుక్రవారం మోదీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌ను ఎస్‌ఐ కె.పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు,మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య,చింత దుర్గారావు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


రోడ్డు నిర్మాణపనులు ప్రారంభిస్తున్న సర్పంచ్‌లు ముత్యాలమ్మ, మాలన్న

జి.మాడుగుల: మండలంలో కిల్లంకోట, బొయితిలి పంచాయతీల్లో కోడిమామిడి నుంచి కిల్లంకోట వరకు రూ.2.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఏడు కిలోమీటర్ల రోడ్డు, కోడిమామిడి–నరావల్లి, బూసుపల్లి వరకు రూ.2.80 కోట్లతో నిర్మించనున్న 8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్‌లు బూటారి ముత్యాలమ్మ, లనంగి మాలన్న ప్రారంభించారు. ఎంపీటీసీ ఎల్.అప్పలరాజు, మాజీ సర్పంచ్‌లు ఎం.ప్రసాదరాజు,కిదారి భీంబాబు, మాజీ ఎంపీటీసీ బ్రహ్మలింగం, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణబాబు, భగవాన్‌రావు పాల్గొన్నారు.

అ‘పూర్వ’ సమ్మేళనం

ముంచంగిపుట్టు: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల–1లో 2005–2006 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సమ్మేళనం శుక్రవారం జరిగింది. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, హైదరాబాద్ తదితర జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన 154 మంది పూర్వ విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. గతంలో చదువుకున్న పాఠశాలలో ఒకచోట చేరి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. విందు భోజనాలతో సందడి చేశారు. ఇక నుంచి ప్రతి ఏడాది పాఠశాలలో అందరూ కలవాలని నిర్ణయించుకున్నారు. అలనాటి గురువులైన మన్మథరావు, అప్పలకొండ, పూర్ణచంద్రరావు, సూర్యనారాయణ, రాధకృష్ణ, కామేశ్వరరావు, ఆదినారాయణలను ఆహ్వానించి, ఘనంగా సత్కరించారు.


ముంచంగిపుట్టులో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఎంపీ కోటా నిధులతో డొనూరులో బోర్‌వెల్

కొయ్యూరు: అరకు ఎంపీ మాధవి కోటా నిధులతో డొనూరులో బోర్‌వెల్ పనులు ప్రారంభించారు. మండల బూత్ కమిటీ కన్వీనర్ పాట్టిక పోతురాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు సురేష్ పట్నాయక్ దీనిని ప్రారంభించారు. బోరువెల్ వేయడంతో తాగునీటి ఇబ్బందులు తగ్గుతాయని వారు చెప్పారు.

మోటార్ యూనియన్ అధ్యక్షుడిగా రాజయ్య



అరకులోయటౌన్: స్థానిక వాయుపుత్ర మోటార్ యూనియన్ అధ్యక్షుడిగా మొష్యా రాజయ్య ఎన్నికయ్యారు. శుక్రవారం మండలంలోని కొత్తవలస గార్డెన్‌లో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మోటర్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.


రైతులకు మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న జన కల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది

గంగవరం : వ్యవసాయ ఉత్పత్తుల పెంపునకు చెట్లు దోహదపడతాయని డబూర్ ఇండియా శాస్త్రవేత్త ఎల్. రామమూర్తి, జన కల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ ఎం.ఎస్. ఆర్ కిషోర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని జగ్గంపాలెం, జియ్యంపాలెం గ్రామాల్లో రైతులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జన కల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ కిషోర్ మాట్లాడుతూ గంగవరం, గోకవరం, కోరుకొండ తదితర 15 గ్రామాల్లో 3,200 మొక్కలను పంపిణీ చేసినట్లు చెప్పారు. జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సిబ్బంది అప్పలరాజు, రైతులు పాల్గొన్నారు.

శ్రీ శారదాంబ నమోస్తుతే


గంగవరంలో సరస్వతీ దేవి అలంకరణలో రాజరాజేశ్వరి దేవి


దూసరపాములో సరస్వతీ దేవి అలంకరణలో దుర్గమ్మ

ఎటపాక: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నందిగామ, తోటపల్లి, గుండాల గ్రామాల్లో పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. నందిగామలో భవానీ మాలధారణ చేసిన భక్తులు అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి పూజలు చేశారు.

రాజవొమ్మంగి: మండలంలోని దూసరపాము గ్రామంలో దుర్గమ్మ శుక్రవారం భక్తులకు సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి నూతన వస్త్రాలు, ఎర్రటి గాజులు, పూలు, పసుపుకుంకుమలు సమర్పించారు. అనంతరం ఆలయం వద్ద భారీ ఎత్తున అన్నసమారాధన జరిపారు. జడ్డంగి, చెరుకుపాలెం, బద్దిమందల, చికిలింత, లాగరాయి, రాజవొమ్మంగి శివాలయం కొండపై, కొండపల్లి, శరభవరంలో, కొమరాపురం, నెల్లిమెట్లకాలనీల్లో శరన్నవరాత్రి మహోత్సవాలు ఆరవ రోజు వైభవంగా జరిగాయి.

గంగవరం : స్థానిక శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారిని సరస్వతీదేవి అలంకరణలో విశేష పూజలు నిర్వహించారు. భారీగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.


ఎటపాకలో సరస్వతీదేవి అమ్మవారికి పూజలు చేస్తున్న మహిళలు


దూసరపాములో సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న భక్తులు

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్, అల్లూరి యువసేవా సంఘం సభ్యులు

కొయ్యూరు: నిరుపేద కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్, అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అండగా నిలిచాయి. కొద్ది రోజుల కిందట చిట్టింపాడు పంచాయతీ గోపవరానికి చెందినసెగ్గే రమణ బాబు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతనికి భార్య,ముగ్గురు పిల్లలున్నారు. ఆ కుటుంబానికి రూ.పదివేల నగదును శుక్రవారం అందజేశాయి. ఈ కార్యక్రమంలో అల్లూరి యువసేవా సంఘం నుంచి టి.మల్లేష్, హెల్పింగ్‌హ్యాండ్స్ సభ్యులు కుర్థి శ్రీను, రామరాజు, నూకరాజు, బాలయ్య, గోపి, లక్ష్మణరావు, దావీదు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో కృషి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కూడా రాజుబాబు

హుకుంపేట: గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంపీపీ కూడా రాజుబాబు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల ప్రగతిని సమీక్షించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తమ పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు. మండల పరిషత్, జిల్లా పరిషత్, గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణంతో పాటు సాగు, తాగునీరు సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. అభివృద్ధి పనులను అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరావు, ఈవోపీఆర్‌డీ ఎం.విశ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు అప్పలరాజు, వైస్‌ఎంపీపీలు సుడిపల్లి కొండలరావు, ఒంటుబు ప్రియాంక పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని వినతి


రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్న గిరిజనులు

అనంతగిరి: మండలంలోని జీనబాడు పంచాయతీ బల్లగరువు నుంచి దాయర్తి వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల బీటీరోడ్డు నిర్మాణానికి 'మిషన్ కనెక్ట్ పాడేరు'లో నిధులు మంజూరైనా నేటికీ పనులు ప్రారంభం కాలేదని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని ఆయా గ్రామాల గిరిజనులు శుక్రవారం విజ్ఞప్తి చేశారు. దీంతో పాటుగా పినకోట, పెదకోట, జీనబాడు పంచాయతీ పరిధిలోగల పీచుమామిడి, గుమ్మంతి, కరకవలస, గుర్రాలబైలు, రాచకీలం, రెడ్డిపాడు, మద్రేబు, తున్సీబు, కోటలగరువు గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నేటికీ గుర్రాలపైనే ప్రయాణాలు సాగిస్తున్నామని వారి తెలిపారు. ప్రభుత్వ భవనాలు నిర్మించాలన్నా, ఇళ్లు కట్టాలన్నా ఇసుక, సిమెంట్ గుర్రాలపై తరలించాల్సి వస్తోందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు కోరారు.

గిరిజన మ్యూజియం కార్మికుల నిరసన

అరకులోయ రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని గిరిజన మ్యూజియం, ఐటీడీఏ అతిథి గృహం, పద్మాపురం, కొత్తవలస గార్డెన్‌ల్లో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడి రాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాంబాబు, గురువులు, సునీల్, మంగ్లయ్య, జయరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమ్మ పడిపూజ

సీలేరు: స్థానిక రామాలయం సెంటరు వద్ద దుర్గాదేవి 18 మెట్ల పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం రాము,గిరిజ దంపతుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుపక్క ప్రాంతాల్లోని భవానీ భక్తులు, గురుభవానీలు సన్యాసిరావు, అనిల్, శ్రీను, కాశి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నర్సీపట్నం కోలాట బృందం


అన్నమయ్య కోలాట బృందం

నర్సీపట్నం: తిరుపతి బ్రహ్మోత్సవాల్లో నర్సీపట్నానికి చెందిన అన్నమయ్య కోలాట బృందం పాల్గొంది. అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీవారి ఉత్సవాల్లో కోలాట ప్రదర్శన పూర్తి చేసుకుని శనివారం స్వస్థలానికి చేరుకుంది.